ప్రజాశక్తి
బుధవారం 6 నవంబర్ 2024 5 అనంతపురం

లక్షుంపల్లిలో తొలగించిన పత్తి పంట

ప్రజల రక్షణకే ప్రాధాన్యత

◆ నిజాయితీ, నిబద్ధతతో పని చేయాలి
◆ గత పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం
◆ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత
◆ అనంతలో ఘనంగా డీఎస్పీ పాసింగ్ అవుట్ పరేడ్

పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న హోం మంత్రి వంగలపూడి వనత

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కు ప్రాధాన్యతను ఇచ్చేలా పోలీసులు విధులు నిర్వహించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావు, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రొబేషనరీ డీఎస్పీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ, రాష్ట్ర ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడటానికి పోలీసు వత్తిని ఎంచుకోవడం హర్షణీయం అన్నారు. పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదని, ఇందులో మీరు 24/7 విధుల్లో ఉండాల్సి ఉంటుందన్నారు. నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధులపై నిబద్ధతలను కలిగి ఉండాలన్నారు. సమాజాన్ని సుస్థిరంగా ఉంచి శాంతిభద్రతలు కాపాడే కీలక బాధ్యతలు కలిగి ఉంటారన్నారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా, నేరం జరిగినా వెంటనే స్పందించి పరిష్కారం చూపే పోలీసు వ్యవస్థను అందరూ గౌరవించాలన్నారు. పోలీసుశాఖకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. పోలీసుల గౌరవం పెంచేదిశగా ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు. గత ఐదేళ్లలో పోలీసుశాఖ నిర్వీర్య అయ్యిందన్నారు. ఫింగర్ ప్రింట్, ఐడెంటిఫికేషన్ టూల్స్‌కు కూడా డబ్బు ఇవ్వని పరిస్థితి ఉండేదన్నారు. కనీసం అప్పాను నిర్మించలేని దుస్థితిని చూశామన్నారు. గ్రేహౌండ్స్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సంపూర్తిగా నిధులు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం రూ.9 కోట్లుకు యుసిసి ఇవ్వకపోవడం వల్ల రూ.200 కోట్లు ఆగిపోయి పెండింగ్‌లో నిలిచాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను పటిష్టం చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే ముఖ్యమంత్రే స్వయంగా ఆయా జిల్లాల ఎస్పీలతో మాట్లాడి అప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి మహిళలు, చిన్నారుల రక్షణపై ఉన్న చిత్తశుద్ధి అవగతం అవుతోందన్నారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం సుమారు రూ.600 కోట్లు పోలీసు సంక్షేమం, సౌకర్యాల కల్పనకు కేటాయించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. పోలీసు స్టేషన్ల నిర్మాణం, ఆధునీకరణలు చేయాల్సి ఉందన్నారు. సాంకేతికతను ఉపయోగిస్తూ నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పోలీసు విధుల్లో ఉన్న వారంతా నిష్పక్షపాతంగా, నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. మహిళలు, చిన్నారుల రక్షణ విషయంలో రాజీపడకుండా బాధ్యతగా వ్యవహరించి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

విధులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
డిజిపి ద్వారకా తిరుమల రావు

శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలు పోలీసు విధులు, చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకుని ప్రజలకు పోలీసు సేవలను అందించాలని డిజిపి ద్వారకా తిరుమలరావు సూచించారు. దశల వారీగా నిర్వర్తించే ప్రొబేషనరీ విధుల సందర్భంగా కింది స్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు ఉన్న సాధక బాధకాలు తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. చట్టాలపై సమగ్ర అవగాహన చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, నిర్భయంగా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ రెండూ కీలకమే అన్నారు. పోలీసు సేవలు అవసరమైన వారి పట్ల మరింత సానుభూతితో ఉండాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి జిల్లాలోనూ సైబర్ స్టేషన్ ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని తెలిపారు. సైబర్ ఫోరెన్సిక్ విషయంలో కొత్త టూల్స్ కొనుగోలు చేసే ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. మానసికంగా వేదనకు గురిచేసే సోషల్ మీడియా నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం, చివరి వరకు నిజాయితీగా, అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యమని డిజిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్, ఐజిపి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర పోలీసు శాంతిభద్రతల విభాగం ఐజిపి సిహెచ్.శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి, అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎస్పీలు పి.జగదీష్, వి.రత్న, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాలవ శ్రీనివాస్, జెసి.అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ గిరిజమ్మ, అనంతపురం నగర మేయర్ వసీంతో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, పలువురు సిఐలు, ఎస్ఐలు, శిక్షణ ముగించుకున్న డీఎస్పీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వంగలపూడి అనిత

మాట్లాడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

పతకాలు అందజేత

డీఎస్పీల శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాల్లో రాణించి, ప్రతిభ కనపరిచిన ప్రొబేషనరీ డీఎస్పీలకు హోంశాఖ మంత్రి చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. అంతకు మునుపు మంత్రి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు.

దిగుబడి రాదని దున్నేశారు..!

◆ పత్తి పంట రైతులకు కష్టం ◆ వేలాది రూపాయలు మట్టిపాలు

ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, వేలాది రూపాయలు అప్పులు చేసి పంట పెట్టుబడులు పెట్టినా ప్రయోజనం లేకపోవడంతో రైతులు సాగుచేసిన పత్తి పంటలను దున్ని తొలగించేస్తున్నారు. దిగుబడి లేని పంట ఉన్నా.. లేకున్నా ఒక్కటే అన్న ఆలోచనతో ట్రాక్టర్లతో దున్ని తొలగించేస్తున్నారు. ఆరుగాలం కుటుంబం అంతా శ్రమించిన కష్టం మట్టిపాలవడంతో రైతులు కంటతడి పెడుతున్నారు. పెట్టుబడులు సైతం చేతికందక అన్నదాతలు అప్పల ఊబిలో కూరుకుపోయారు.

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

ఒకవైపు ఖరీఫ్‌లో నమ్ముకున్న వేరుశనగ పంట రైతులను నిలువునా ముంచేసింది. సరిగ్గా విత్తనం సాగుచేసే సమయంలో వానలు మొహం చాటేశాయి. విత్తనం భూమిలో వేశాక అతివష్టి రైతలకు శాపంగా మారింది. సహజంగా ఈ ప్రాంతంలో నల్లరేగడి నేలలు పత్తి, శనగ సాగుకు అనుకూలంగా ఉండడంతో ఒకవైపు వేరుశనగ, మరోవైపు శనగ, లేదా పత్తి పంటను రైతులు సాగుచేసుకుంటున్నారు. ఒక పంట నష్టాన్ని తెచ్చిపెట్టినా మరో పంట లాభదాయకంగా ఉంటుందన్న ఆశాభావంతో రైతులు ఈపంటలు సాగుచేస్తున్నారు. అయితే ఈ ఏడాది రెండు పంటలూ అతివష్టి కారణంగా పూర్తిగా చేతికందకుండా పోయాయి. విత్తనం, వ్యవసాయ పనులకు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగిరాలేదు. దీంతో కాపులేని పంటను దున్నేస్తున్నారు. వరుస పంట నష్టాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. చేసిన అప్పులకు వడ్డీలు రైతును కలవర పాటుకు గురిచేస్తున్నాయి. ప్రతి ఏటా పంట చేతికందే సమ యానికి అతివృష్టి లేదా అనావృష్టి రైతు కొంప ముంచు తున్నాయి. రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఒకవైపు కుటుంబ ఖర్చులకి, మరోవైపు పంట పెట్టుబడులు ఖర్చులకి రైతులు భయపడి పోతున్నారు. చాలా మంది రైతులు అప్పుల పాలై కుటుంబపోషణ భారంగా మారి ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిరుత్సాహంతో రైతులు పంటలు పండు తాయన్న నమ్మకం కోల్పోయి పత్తి పంటను దుక్కుదున్ని బీడుగానే మార్చి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకు నేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతులు కోరుతున్నారు.

రైతుకష్టం మట్టిపాలు

"మండలంలోని లక్షుంపల్లి గ్రామానికి చెందిన పుట్లూరు ఈశ్వర్‌రెడ్డి పత్తి పంటను సాగు చేశాడు. కాయలు కాసినా అవి పరిపక్వం చెంది కాయలో పత్తి విచ్చుకునే విధంగా కాయ పగలలేదు. ఆ కాయలలో గులాబీ రంగు పురుగు ఆశించి పంట మొత్తం నాశనం అయింది. మరి కొన్నాళ్ళ వేచిచూసినా పంట చేతికందే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించలేదు. దీంతో ఆవేదన చెందిన సదరు రైతు తన రెండెకరాల పొలంలో సాగుచేసిన పంటను పూర్తిగా దున్ని తొలగించాడు. మండలంలో ఇలాంటి రైతులు చాలానే ఉన్నారు".

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-పామిడి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని టిసి పాఠశాలల్లో ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ రమేష్ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది.. ఎలా వ్యాపించదు.. రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత.. చిన్న చూపు లేకుండా ఎలా జీవించాలనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ సిబ్బంది సందీప్‌కుమార్, ఇఎఒ ఆర్‌డబ్ల్యు జోష్ణ, టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలనతో సదస్సును ప్రారంభిస్తున్న విసి సుదర్శనరావు

సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు అవకాశం

ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శన్ రావు

ప్రజాశక్తి -అనంతపురం

బోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునేందుకు శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి ఉపకులపతి హెచ్.సుదర్శన్ రావు పేర్కొన్నారు. జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో సిఎస్ఈ , ఎఐసిటిఈ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఆధునిక కంప్యూటింగ్ (సూపర్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్) సదస్సు మంగళవారం ప్రారంభం అయ్యింది. ఎఐసిటిఈ వైబ్రెంట్ ఎడ్వడసీ పర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ సర్వీసింగ్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్ (వాణి) సహకారంతో నిర్వహించే సదస్సు ప్రిన్సిపల్ పి.చెన్నారెడ్డి అధ్యక్షతన మొదలైంది. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌ఛార్జి విసి సుదర్శనరావు మాట్లాడుతూ విద్యార్థులకు నూతన విషయాలను అర్థమయ్యేలా భోదించడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు అందించడానికి ఉపాధ్యాయులు తమకున్న పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని విద్యార్థులకు భోధించాలని తెలిపారు. వత్తి ధర్మం, నైపుణ్య అభివృద్ధి, వ్యక్తిత్వ వికాశంను ప్రతి ఉపాధ్యాయుడు ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి మాట్లాడుతూ సదస్సును సద్వినియోగం చేసుకుని సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తమ స్కిల్స్‌ని పెంపొందించు కోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కెఎఫ్.భారతి సదస్సు లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు డాక్టర్ రఘునాథ శర్మ, సాయి శ్యాం, కోఆర్డినేటర్ ఎపి.శివ కుమార్, ఆర్.రాజ శేఖర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, ఎ.ఆనంద రావు, సి.శోభా బిందు, కె.మాధవి, బి.ఈశ్వర్ రెడ్డి, ఎస్‌వి.సత్యనారాయణ, నాగప్రసాద్ నాయుడు, ఎ.సురేష్ బాబు, ప్రశాంతి, లలితతో పాటు అధ్యాపకులు, భోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన ఆర్‌డిఒ

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం ఆర్‌డిఒగా బాధ్యతలు తీసుకున్న కేశవనాయుడు మంగళవారం అనంతపురం నివాసంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా బొకే అందజేశారు.

సాగునీటి వనరుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఎమ్మెల్యేల కార్యాలయాల్లో సిపిఎం వినతులు

ప్రజాశక్తి-గుంతకల్లు

జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7వేల కోట్ల నిధులు కేటాయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యానికి గురవుతున్న తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు పూర్తి చేయడానికి సుమారు రూ.500కోట్లు అవసరమని నీటి రంగ నిపుణులు అంచనా వేశారన్నారన్నారు. ఈ నిధులను బడ్జెట్‌లో కేటాయించేందుకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. తుంగభద్ర డ్యాంకు కొత్త గేట్లు ఏర్పాటు చేయడానికి సుమరు రూ.2,100 కోట్లు ఖర్చు అవుతుందని కేంద్ర జలవనరుల శాఖ అధికారులు అంచనా వేశారన్నారు. కర్నాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి కొత్త గేట్ల నిర్మాణానికి మనవాటా నిధులను ఇచ్చేలా చొరవ చూపాలన్నారు. హంద్రీనీవా పంట కాలువల నిర్మాణానికి రూ.1,200 కోట్లు కేటాయించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచేందుకు రూ.2వేల కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు చెబుతున్నారన్నారు. ఉంతకల్లు జలాశయ నిర్మాణాన్ని చేపట్టాలని, బిటిపికి జీడిపల్లి నుంచి మొదలు పెట్టిన ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించాలన్నారు. పిఎబిఆర్ కుడి కాలువకు సాగునీరు ఇవ్వాలని, సుబ్బరాయసాగర్‌కు నీరు విడుదల చేయాలని, రైతు సాముహిక బిందుసేద్య పథకాలను పూర్తి చేసి చెరువులు, కుంటలను పటిష్టం చేయాలన్నారు. రాగులుపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి చెరువులు, కుంటలకు సాగునీరు అందించాలన్నారు. మండలంలోని కసాపురం, మొలకలపెంట వద్ద ఉన్న తూములు ద్వారా కసాపురం, బుగ్గసంగాల, దోసలుడికి, గుండాల తండా, మొళకలపెంట, పాతకొత్త చెరువు, వైటి.చెరువు, కొంగనపల్లి, మైనాపురం, లచ్చన్నపల్లి వంటి అనేక గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలకు నీరు అందించడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి పంటలు సాగు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యవర్గ సభ్యులు మారుతీప్రసాద్, కసాపురం రమేష్, సాకే నాగరాజు, వైటిసి రమేష్, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : సాగునీటి వనరుల అభివృద్ధి కోసం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈమేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందజేయాలని ఉరవకొండలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్, ప్రధాన కార్యదర్శి గోవిందు, చాబాల మాజీ సర్పంచి ఎర్రిస్వామికి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల వనరుల అభివృద్ధి పనులు తాగు, సాగునీరు, సాముహిక బిందు సేద్యం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. హెచ్చెల్సీ ఆధునీకరణ పనులు పూర్తి చేసేందుకు రూ.500కోట్లు, తుంగభద్ర కొత్త గేట్ల కోసం రూ.2100 కోట్లు కేటాయించాలని, హంద్రీనీవా కాలువ వెడల్పు కోసం రూ.700 కోట్లు కేటాయించాలని, హంద్రీనీవా కాలువ నుంచి రోజూ పది వేల క్యూసెక్కుల నీరు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆయా సమస్యలను మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల నాయకులు జ్ఞానమూర్తి, సీనప్ప, సిద్ధప్ప, కౌలు రైతుసంఘం నాయకులు కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు ఎమ్మెల్యే జమరామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఉరవకొండ టిడిపి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

రాయదుర్గం : జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధి, తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు పూర్తికి, హంద్రీనీవా కాలువ 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయడానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. రాయదుర్గంలోని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నివాసం వద్ద పిఎ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతులేని నిర్లక్ష్యానికి గురవుతున్న తుంగభద్ర ఎగువ కాలువ, ఆధునీకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని, తుంగభద్ర డ్యాంకు కొత్త గేట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, రమేష్, హనుమంతు, అంజి, తిప్పేస్వామి, రామాంజి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరి : డీఎస్పీ

ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న డీఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం రూరల్ : ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్‌లు పొందాలని డీఎస్పీ రవిబాబు సూచించారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా పట్టణంలో ఆటో నడుపుకుంటున్న వారు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలన్నారు. అంతేగాకుండా వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులను దగ్గర ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఆటో నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటరమణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత 'అనంత'కు కృషి : కమిషనర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ప్లాస్టిక్ రహిత అనంతపురానికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కమిషనర్ నాగరాజు సూచించారు. మంగళవారం స్థానిక కౌన్సిల్ హాల్లో ప్రజారోగ్య సిబ్బందితో సమావేశంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అంశంపై, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలకు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి వ్యాపారులందరికీ అవగాహన కల్పించాలన్నారు. పలుమార్లు చెప్పినా ప్లాస్టిక్ నిషేధానికి సహకరించని వ్యాపారులకు అపరాధ రుసుం విధించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ నాగరాజు

ముఖ్యనేతల ఇళ్లకు హోంమంత్రి


హోంమంత్రిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్
హోంమంత్రి వంగలపూడి అనిత రాకతో అనంతపురంలోని ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకొంది. ముందుగా పిటిసి మైదానంలో నిర్వహించిన డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి నేరుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో స్వాగతం పలికారు. వందలాదిగా కార్యకర్తలు రావడంతో సందడి నెలకొంది. తర్వాత దగ్గుపాటి కుటుంబ సభ్యులు ఆత్మీయంగా పలకరించి విందుకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, శ్రావణిశ్రీ, పల్లె సింధూరారెడ్డి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో హోంమంత్రిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

డిజిపితో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ

డిజిపి ద్వారకా తిరుమలరావుతో మంగళవారం నగరంలోని పిటిసిలోని గెస్ట్‌హౌస్‌లో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. ఇందులో భాగంగా పోలీస్‌స్టేషన్లు, ఇక్కడ జనాభా, అర్బన్ పరిధిలోని నాలుగు పంచాయతీల పరిధిలో ఉన్న అంశాలపై చర్చించారు.

ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి హోంమంత్రి

హోంమంత్రికి బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే సునీత

పరిటాల కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. నగరంలో డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొనేందుకు వచ్చిన హోంమంత్రి మంగళవారం ఉదయం నగరంలోని అరవింద్‌నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతోపాటు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అల్పాహార విందులో పాల్గొన్నారు. తర్వాత హోంమంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ పరిటాల ఇంటికి రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పరిటాల రవి కాలం నుంచి ఈ కుటుంబం అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. తనపై వారు చూపిన ప్రేమాభిమానాలు మరువలేనన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, సింధూరారెడ్డి, దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, బండారు శ్రావణి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎపి డిజిపితో ఎంపీ 'అంబికా' భేటీ

అనంతపురం రూరల్ : నగరంలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరైన డిజిపి తిరుమలరావును అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

డిజిపికి బొకే అందజేస్తున్న ఎంపీ

హోంమంత్రి, డిజిపిని కలిసిన ఎమ్మెల్యే వై.శివరామిరెడ్డి

హోంమంత్రికి విన్నవిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఉరవకొండ : జిల్లాకేంద్రంలో ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావును శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరికీ పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండలో అర్బన్, రూరల్ పోలీస్‌స్టేషన్లు ఒకే పోలీస్‌స్టేషన్‌లో నడుస్తున్నాయన్నారు. ఆ పోలీస్‌స్టేషన్ కూడా శిథిలావస్థలో ఉందన్నారు. ఇందులో కార్యకలాపాలు నిర్వహించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. విధులు నిర్వహిస్తున్న పోలీసులు, స్టేషన్‌కు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున పాత పోలీస్‌స్టేషన్ స్థానంలో అర్బన్, రూరల్ విడివిడిగా నూతన పోలీస్‌స్టేన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు.

హోంమంత్రికి ఎమ్మెల్యే శ్రావణిశ్రీ సన్మానం

పుట్లూరు : ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన హోంమంత్రి వంగలపూడి అనితను అనంతపురంలోని నివాసంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రితోపాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ, ఎంఎస్.రాజు, పల్లె సింధూరారెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు.

టిడిపి నాయకుల వినతి

హోంమంత్రితో మాట్లాడుతున్న పుట్లూరు టిడిపి నాయకులు

జిల్లా పర్యటనకు వచ్చిన హోంమంత్రి వంగలపూడి అనితను మండల టిడిపి నాయకులు మంగళవారం అనంతపురంలో మర్యాద పూర్వంగా కలిశారు. ఇందులో భాగంగా పుష్పగుచ్ఛం అందజేశారు. తర్వాత మండల సమస్యలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, రామచంద్రనాయుడు, సుదర్శన్‌నాయుడు, ఆదినారాయణరెడ్డి, రామునిరెడ్డి, శివారెడ్డి, వాసుదేవ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రామ చంద్రారెడ్డి తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

వైద్యురాలికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు, ఆశావర్కర్లు

18న ధర్నాకు అనుమతివ్వాలని వినతి

బొమ్మనహాల్ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వతేదీన కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాకు ఆశావర్కర్లు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి కోరారు. ఈమేరకు మంగళవారం మండల పరిధిలోని శ్రీధర్‌ఘట్ట ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ఉన్న ఆశావర్కర్లతో కలిసి మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న ఆశావర్కర్లకు పదవీ విరమణ బెనిఫిట్ ఇవ్వాలని, ప్రమాద బీమా కల్పించాలని, మెటర్నటి సెలవులు, అనారోగ్య సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికే ఈనెల 18న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ ధర్నాకు వెళ్లేందుకు ఆశావర్కర్లకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

తాగునీటి మోటార్‌కు మరమ్మతులు

గుత్తి : మండలంలోని పి.ఎర్రగుడి గ్రామపంచాయతీ పరిధిలోని మజరా గ్రామం ఈశ్వరపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్యను నాయకులు పరిష్కరించారు. గ్రామంలోని తాగునీటి పథకానికి సంబంధించిన విద్యుత్ మోటారు, స్టార్టర్ మరమ్మతులకు గురయ్యాయి. సమస్యను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ సోదరుడు గుమ్మనూరు నారాయణ దృష్టికి గ్రామ సర్పంచి పాపన్న తీసుకెళ్లడంతో ఆయన చొరవతో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకే.చౌదరి, నాయకులు జక్కలచెరువు ప్రతాప్, బేతాపల్లి శీనా సహకారంతో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ మోటార్, స్టార్టర్ ను బాగు చేసి తాగునీటిని సరఫరా చేశారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆశా కార్యకర్తలతో సమావేశం

యాడికి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. జ్వరం వచ్చిన ప్రతివ్యక్తికీ రక్త పరీక్ష చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీరామ్, పరమేష్, సిహెచ్‌ఒ జుబేదా, పిహెచ్‌ఎన్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్‌గౌడ్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలపై అఘాయిత్యాలను నిరోధించాలి

రాప్తాడు : రాష్ట్రంలో జరుగుతున్న బాలికలపై అఘాయిత్యాలను నిరోధించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షురాలు స్వాతంత్ర్యకుమారి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రోజూ ఎక్కడో ఒకచోట బాలికలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితులకు సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు శాంతకుమారి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఫార్మసిస్టు అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అనిల్‌కుమార్

అనంతపురం : ఇండియన్ ఫార్మాసిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అనంతపురానికి చెందిన మేకల అనిల్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, ఫార్మసీ విభాగంలో చదువుతున్న విద్యార్థులు, ఫార్మాసిస్టులు, ఫార్మా కంపెనీల్లో పని చేస్తున్న ఫార్మసిస్టుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ఫార్మా కంపెనీల్లో ఫార్మసీ కోర్స్ స్థానికంగా చదివిన వారికి తప్పనిసరిగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఫార్మసీ స్టోర్స్‌లో రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్‌లే ప్రొప్రేటర్‌గా ఉండే మెడికల్ షాప్‌లకు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, తదితరులు అనిల్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

పామిడి : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ ఆదేశాల మేరకు మండల ఇన్‌ఛార్జి ఈశ్వర్ సహాయ, సహకారాలతో పామిడి పంచాయతీలో అభివృద్ధి పనులను శరవేగంగా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సెక్రటరీ గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మురికి కాలువలను శుభ్రం చేయడం, రహదారుల నిర్మాణం, నిర్వహణ లాంటి పనులను ముమ్మరంగా చేస్తున్నామన్నారు. పంచాయతీని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. పంచాయతీ ప్రజలకు త్వరలోనే ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించనున్నట్లు తెలిపారు. కాగా కాలువ గడ్డ వీధి నుంచి బీసీసీ రోడ్డు విస్తరణలో భాగంగా అక్రమ కట్టడాలను తొలగించారు.

గార్బేజీ పాయింట్ల పరిశీలన

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని వివిధ డివిజన్ల పరిధిలో ఉన్న గార్బేజీ పాయింట్లను కమిషనర్ నాగరాజు మంగళవారం పరిశీలించారు. ద్విచక్ర వాహనంలో హెల్త్‌ాఫీసర్‌ను వెంట బెట్టుకుని ఇరుకు వీధుల్లో పర్యటించారు. ముఖ్యంగా నగరంలోని భాగ్యనగర్, రాణీనగర్, గడంగ్ స్ట్రీట్‌లను పరిశీలించారు. తర్వాత శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ బుట్టల ఆంజనేయులు, వార్డు శానిటేషన్ సెక్రటరీలను గార్బేజీ పాయింట్లలో చెత్తను తీసి వేసి బ్లీచింగ్ సున్నం, పౌడర్ చల్లమని ఆదేశించారు. అలాగే కాలువల్లోని పూడిక, అడ్డంకులను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

గార్బేజీ పాయింట్లను పరిశీలిస్తున్న కమిషనర్ నాగరాజు

నేడు మండల వ్యాప్తంగా గ్రామసభలు

ప్రజాశక్తి-నార్పల
నార్పల మండలాన్ని తీవ్రమైన కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం మండలవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంపై గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ గంగావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఆయా గ్రామాలకు పర్యవేక్షణ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఆయా సభల్లో ఉపాధి హామీ పథకంలో కూలీల హక్కులు, చేయాల్సిన పనులు, కొత్త పనులు గుర్తించుట, పరిపాలన మంజూరు కోసం నివేదికలు పంపడం వంటి అంశాలపై వివరించనున్నట్లు తెలిపారు.

యాడికి : మండలవ్యాప్తంగా బుధవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వీర్రాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ 2024వ సంవత్సరానికి యాడికిని కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో నివారణ చర్యల్లో భాగంగా ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం కింది పనులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

గార్లదిన్నె : గార్లదిన్నె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో బుధ, గురువారాల్లో మండలవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు యోగానందరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభల్లో ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై చర్చించనున్నట్లు తెలిపారు.

మాల్యం ఎర్రన్న కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉరవకొండ
ఇటీవల మృతిచెందిన విడపనకల్ మండలం గడేకల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, వాల్మీకి నేత మాల్యం ఎర్రన్న కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ముందుగా ఎర్రన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ గత 45ఏళ్ల నుంచి ఎర్రన్న తనతోనే నడిచారన్నారు. ఆయనతో కలిసి ఎన్నో పోరాటాలు చేశానని గుర్తు చేశారు. అలాంటి ఎర్రన్న లేని లోటు తీరదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో సిపి వీరన్న, కరణం భీమిరెడ్డి, రాకెట్ల అశోక్‌కుమార్, లత్తవరం గోవిందు, సర్పంచి ఉమాశంకర్, ఎంపిటిసి ఓబులేష్, మాజీ ఎంపిటిసి ప్రసాద్, హంపయ్య, వన్నూరుస్వామి, తిక్కన్న, ధనుంజయ్యరెడ్డి, శివారెడ్డి, రాముడు, రామాంజనేయులు, కురువ భీమలింగ, మేకల.నాగరాజు, నెట్టికల్లు, భీమేష్, తదితరులు ఉన్నారు.

మాల్యం ఎర్రన్న కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

శ్రీచైతన్య పాఠశాలలో నాసా కిట్లు పంపిణీ

నాసా కిట్లను అందజేస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం

కళ్యాణదుర్గం రూరల్ : అమెరికాలోని స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొనే పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు మంగళవారం నాసాకిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ డి.బాబు, కోఆర్డినేటర్ తిరుమలేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశానికి చెందిన శాస్త్రవేత్తలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. అలాంటి శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్‌కుమార్, కోఆర్డినేటర్ తిరుమలేష్‌రెడ్డి, డీన్ తిప్పారెడ్డి, ప్రైమరీ ఇన్‌ఛార్జి లీలావతి, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి హేమలత, నాసా ఇన్‌ఛార్జి రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

టేబుళ్లను అందజేస్తున్న ఎస్‌ఆర్‌ఐటి సభ్యులు

శింగనమల : బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీపురం వద్ద ఉన్న ఎస్‌ఆర్‌ఐటి కళాశాల సోషల్ రెస్పాన్సిబిలిటీ సెల్ ఆధ్వర్యంలో కొర్రపాడు బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు రూ.80వేలు విలువజేసే వస్తు సామగ్రిని విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం.రంజిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.బాలకృష్ణ, పబ్లిక్ రిలేషనల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు జి.హేమంత్‌కుమార్‌యాదవ్, నాగజయుడు, చిన్నపుల్లయ్య, పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు జి.విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
S.O.P.NO:16/2024
Between:
1.వి.సుబ్బారావు
2.వి.మధుసూధనరావు ...అర్జీదారులు
V/S
నిల్ ...రెస్పాండెంట్లు
ప్రకటన
గుత్తి పట్టణంలో నివసించిన వి.వెంకటరత్నం తన జీవిత కాలంలో M/s Reliance Indusrties Limited (RIL) Mumbai Now Called as JIO Finance Services Limited (JFSL Company) నందు 772 Shares కొన్నాడు. అతను మరణాంతము అతని వారసులు (అర్జీదారులు) సదరు షేర్లను తమ పేరిట మార్పించు కొనుటకు అర్జీదారులు తాము వి.వెంకటరత్నం వారసులమనియు Succession Certificate మంజూరు చేయవలసినదిగా పై కోర్టు నందు అర్జీదాఖలు చేసి యున్నారు. సదరు వారసత్వపు సర్టిఫికెట్‌ను పై వారు తీసుకొనుటకు వేరే వారికైనను అక్షేపణలు యున్నయెడల అట్టి వ్యక్తులు సదరు కోర్టు నందు 25/11/2024వ తేదిన ఉదయం 10:30 గంటలకు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల కోర్టు వారు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
జి.విజయ భాస్కర్,
అర్జీదారుల తరుపున వకీలు, గుత్తి
సెల్:8919217450

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

డిప్యూటీ సిఎం పవన్ వ్యాఖ్యలే నిదర్శనం-మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ
రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగలవారం ఉరవకొండలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి సోషల్ మీడియాపై ప్రభుత్వం కక్షకట్టి కేసులు పెడుతోందని మండిపడ్డారు. రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వందమందిపైన కేసులు నమోదు చేశారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అన్నారు. ప్రభుత్వం ఉండేది ప్రత్యర్థులపై కేసులు పెట్టడానికి కాదని, ప్రజలకు చేసే మంచిపనులపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఆఖరికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కూడా పక్కనపెట్టి పోలీసులు సోషల్ మీడియాపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. అధికార కూటమికి తలొంచి అక్రమ కేసులు పెడితే పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తాం. సుప్రీంకోర్టు వరకు వెళ్తామని హెచ్చరించారు. మరోవైపు ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పారు. రెడ్‌బుక్ థర్డ్ చాప్టర్ అమలు చేస్తానని మంత్రి నారా లోకేష్ ప్రకటించడం దుర్మార్గమని లోకేష్ హింసా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, ఎంపిపి నరసింహులు, పట్టణ రూరల్, మండల కన్వీనర్లు ఎసి ఎర్రిస్వామి, సుంకన్న, సమన్వయకర్త ఓబన్న, మాజీ ఎంపిపి చంద్రమ్మ, నాయకులు బసవరాజు, అశోక్‌కుమార్, లత్తవరం గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుత్తి
విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, పట్టణ కార్యదర్శి ధను పిలుపునిచ్చారు. మంగలవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల వసతి, విద్యా దీవెన పథకాలకు సంబంధించిన రూ.3,480 కోట్లు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల సొంత భవనాలకు నిధులు కేటాయించి, విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు రూ. 3000 ఇవ్వాలన్నారు. డిగ్రీ కళాశాలలో మేజర్, మైనర్ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 77ను రద్దుచేసి పీజీ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ వర్తింప చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాకు విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉమేష్‌యాదవ్, రాజేష్, చరణ్, సుధాకర్‌యాదవ్, జిలాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నేడు మెగా రక్తదాన శిబిరం

అనంతపురం : శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ ఝాన్సీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కమ్మభవన్ సమీపంలోని ఉచిత మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఎజిఎం సుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం – ప్రాణదానం అన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ రక్తదానం శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కావున ఉత్సాహవంతమైన యువకులు రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పీర్ల చావిడికి విరాళం

శింగనమల : మండలంలోని సి.బండమీదపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పీర్లచావిడికి వైసిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి మంగళవారం రూ.50వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బండమీదపల్లి గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాకెట్ల వైద్యాధికారి పావని

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

రాకెట్ల వైద్యాధికారి పావని

ప్రజాశక్తి-ఉరవకొండ
బాల్యవివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాకెట్ల ప్రభుత్వ వైద్యాధికారి పావని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చిన్నతనంలో పిల్లలకు వివాహం చేయరాదన్నారు. అలా చేస్తే పిల్లల చదువు పాడవుతుందన్నారు. బలవంతంగా వివాహాలు చేస్తే శిక్షార్హులు అవుతారన్నారు. తర్వాత న్యుమోనియా వ్యాధి లక్షణాలు, చికిత్స గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎఎన్ఎంలు పద్మావతి, కోమల చాముండేశ్వరి, అనూషా, హేమలత, సలీమా, లలిత, హెల్త్ అసిస్టెంట్ రఘునాథ, ఆశాలు పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : రిలయన్స్ డిజిటల్ పైన, 2వ ఫ్లోర్, సుభాష్‌రోడ్డు, క్లాక్‌టవర్ దగ్గర, అనంతపురం.-వలీసాబ్ రోడ్, అరబిక్ రెస్టారెంట్ ఎదురు, కదిరి. -లక్ష్మీబజార్, అనంతపురం మెయిన్‌రోడ్డు, ఎపిజిబి బ్యాంక్ దగ్గర, రాయదుర్గం. - ఫస్ట్‌ఫ్లోర్, వాల్మీకి సర్కిల్, కళ్యాణదుర్గం. -చలపతి ఎన్‌క్లేవ్, ఫస్ట్‌ఫ్లోర్, పరిగిల్ బస్టాప్ దగ్గర, హిందుపూర్. - ఫస్ట్‌ఫ్లోర్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర,గుంతకల్. -డోర్ నెం.22-503, సబ్ జైల్ ఎదురు, యాదవ స్ట్రీట్ మెయిన్ రోడ్డు, ధర్మవరం. -డోర్.నెం.15/391, ఫస్ట్ ఫ్లోర్, అశోక్ పిల్లర్ దగ్గర, తాడిపత్రి.- D.no: 8/406, ,Near Honda showroom, Ananthapur Road, Gooty - 515401.- DoorNo10-99, APSRTC Main Road, Near:HDFC Bank, Ananthapuram District, Uravakonda, Pin : 515812 Ph: 9573999826
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 3250.79 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #10-314, 2 nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram, PIN -515001, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#10-314, 2nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram , PIN - 515001,
AUTHORISED PERSON ZONAL MANAGER,
CHANDRASEKHAR REDDY PH:99666-44110

బీమా చెక్కు అందజేత

పెద్దపప్పూరు : ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కును మండలంలో కొట్టాలపల్లి గ్రామంలోని కమలమ్మ కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఆరునెలల క్రితం కమలమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో ఆమెకు బీమా కింద రూ.2లక్షలు మంజూరైంది. దీంతో సంబంధిత చెక్కును ఆమె కుమారుడు సుధీర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎపిజిబి బ్యాంకు మేనేజర్ బొజ్జన్న, జిల్లా కోఆర్డినేటర్ శివశంకర్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది భార్గవి, శివకుమార్, హరినాథ్, పెద్దవడుగూరు సిఎఫ్ఎల్‌బి లక్ష్మానాయక్, రవి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

ఆలయ ధర్మకర్త మృతి

శ్రీరాములు (పాతచిత్రం)

రాయదుర్గం : పట్టణంలోని నేసేపేటలో ఉన్న చౌడేశ్వరీదేవి ఆలయ ధర్మకర్త గట్టు శ్రీరాములు (82) మంగళవారం మృతిచెందారు. బెంగళూరులో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు 2వ కుమారుడు శ్రీనివాసులు తెలిపారు. శ్రీరాములు ఉపాధ్యాయులుగా పని చేసి పదవీ విరమణ అనంతరం చౌడేశ్వరీదేవి ఆలయ ధర్మకర్తగా కొనసాగుతున్నారు. ధర్మకర్తగా తొగట వీర క్షత్రియ కులస్తుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆయన మృతికి ఆలయ కమిటీ అధ్యక్షులు సిరుమాలు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మద్దిలేటి ప్రభాకర్, కార్యదర్శి హనుమంతు, కోశాధికారులు మద్దిలేటి సత్యనారాయణ, గుద్దిటి లోకేష్, తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాగా బుధవారం రాయదుర్గంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

పేకాటజూదరులు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సిఐ వెంకటరమణ

డిహీరేహాల్ : మండల కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న 13మంది పేకాట జూదరులను మంగళవారం అరెస్టు చేసినట్లు సిఐ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కాగా అందిన సమాచారం మేరకు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో వెళ్లి దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా మట్కా, పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆలోచనే ఆవిష్కరణకు నాంది

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి -అనంతపురం

చిన్న ఆలోచనలే భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలకు నాంది పలుకుతాయని జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శనరావు విద్యార్థులకు సూచించారు. అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈమెర్జ్-2కె24 జాతీయ సదస్సును ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌ఛార్జి విసి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ప్రతి ఇంజినీరింగ్ బ్రాంచ్ మమేకమై ఉంటుందని తెలిపారు. విద్యార్థులు వారి చిన్న ఆలోచనలు భవిష్యత్తులో గొప్ప విషయాలకు నాంది పలుకుతాయని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో సరికొత్త ఆలోచనలకు మంచి అవకాశాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. బెంగళూరు ఆలానాస్ టెక్నాలజీస్ పి.జయప్రకాశ్ మాట్లాడుతూ ఇన్స్టిట్యూట్, ఇండస్ట్రీల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకుంటే విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ప్లేస్‌మెంట్ అవకాశాలను అందిపుచ్చుకుని గొప్ప కంపెనీల్లో ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగం అధిపతి డా॥జి.మమత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, ఈసిఈ విభాగం అధ్యాపకులు, వివిధ విభాగాలు ఆధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న విసి సుదర్శనరావు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని 104 ఉద్యోగులు కోరారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆష్రాఫ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా తమకు వేతనాలు చెల్లించలేదన్నారు. దీంతో కుటుంబాల పోషణ భారమైందన్నారు. అలాగే 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలన్నారు. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఇఒకు జీవో 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్‌ను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 104 పైలెట్ మల్లికార్జున, డిఇఒ వస్సూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని 104 ఉద్యోగులు ప్రాథమిక ఆరోగ్య వైద్యాకారులు ఎ.లోకేష్‌కుమార్, పి.శివసాయి, తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి ఆర్.కీర్తన, జి.సాయినాగశ్రీకి మంగళవారం వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా 104 ఉద్యోగులు మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే కుటుంబాలు ఎలా గడవాలని ప్రశ్నించారు. పెండింగ్ వేతనాలతోపాటు అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, డిఇఒ రవికుమార్, డ్రైవర్ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని 104 సిబ్బంది ఆవులదట్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో కుటుంబాలను పోషించడం చాలా కష్టమవుతోందన్నారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 డ్రైవర్ రాఘవేంద్ర, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల ఆందోళన

బ్రహ్మసముద్రం మండలంలో వినతిపత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలి

రవాణా శాఖ అధికారి రమేష్

ప్రజాశక్తి-కుందుర్పి

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని రవాణా శాఖ అధికారి రమేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా దాదాపు 250 మంది విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు సమీపంలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. మీపైనే మీ కుటుంబం ఆధారపడి ఉంటుందని, కావున ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్వేతబిందు, ఆర్టీటీ చైర్మన్ తిప్పేస్వామి, సర్పంచి మారుతీశ్వరి రామ్మూర్తి, ఎంపిపి కమలా నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, వైస్ ఎంపిపి భీమిరెడ్డి, సబ్ ఇన్స్‌పెక్టర్ నగేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, జూనియర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఆర్టీటీ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత వార్షికోత్సవంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

యాజమాన్య పద్ధతుల్లో పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి-గుత్తి

మేలైన యాజమాన్య పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్ సూచించారు. మంగళవారం మండలంలోని తురకపల్లి గ్రామంలో పొలంబడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా భూసార పరీక్ష ప్రాధాన్యత, ఎరువుల యాజమాన్య సమగ్ర వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. తర్వాత పండ్ల తోటలు ఉద్యాన పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన మెళకువలను ఉద్యానవన అధికారిణి మిత్రవింద మాధవి సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ప్రదీప్‌కుమార్, విఎఎ మానస, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండలంలోని గజరాంపల్లి గ్రామంలో సాగు చేసిన పత్తి పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు, ఎఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మణ్ మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా గులాబీ రంగు పురుగు ఉత్పత్తి ఎక్కువగా ఉండటాన్ని గమనించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారిణి లీనావసుంధర, డిఆర్‌సి ఎడిఎ శైలజ, సైంటిస్ట్ డాక్టర్ భార్గవి, శ్రీనివాస్, ఎఇఒలు శ్రీనివాసరావు, ప్రసాద్, విహెచ్ఎ సాయిప్రసన్న, ఎంపిఇఒ రాధా, రామాంజనేయులు, రైతులు హనుమంతురెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రాముడునాయక్, పరమేశ్వరప్ప, రామాంజనేయులు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'లో అధికారులు

గుత్తి మండలంలో కందిపంటను పరిశీలిస్తున్న అధికారులు

10న యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభ

ప్రజాశక్తి-ధర్మవరం

యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 10వ తేదీన కదిరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మహాసభ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.జయచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం రామగిరి మండల యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. రామగిరి మండలం కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్‌సిని అమలు చేయాలన్నారు. బకాయి పడ్డ డి.ఎ, పిఎఫ్, ఎపిజిఎల్ఐసిలను వెంటనే విడుదల చేయాలన్నారు.

అనంతరం రామగిరి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాలగొండ్ల శివయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ.వినయ్ కుమార్, రామగిరి మండల గౌరవ అధ్యక్షులుగా ఆర్.గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షురాలుగా బి..పద్మజ, ఉపాధ్యక్షులుగా శివారెడ్డి, కోశాధికారిగా సురేష్, జిల్లా కౌన్సిలర్లుగా సకల చంద్రశేఖర్, ఇ.మల్లేష్, ఎం.ఆదినారాయణ, రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులుగా సి.తులసమ్మ, ప్రసాద్, మల్లికార్జునలను ఎన్నుకున్నారు.

షూటింగ్‌లో సత్తా చాటిన

విద్యార్థులకు మంత్రి అభినందన

ప్రజాశక్తి అనంతపురం

రాజమండ్రిలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్ కాంపిటీషన్ విభాగంలో అనంతపురం విద్యార్థులు వారి ప్రతిభ కనపరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ విద్యార్థులను రాష్ట్ర హోం మంత్రి అనిత అభినందించారు. అండర్ 14 గర్ల్స్ పిస్టల్ విభాగంలో ధాత్రి శివాని, ఓపెన్ సైట్ రైఫిల్ బాయ్స్ విభాగంలో తీక్షన్ సాయి 3వ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. మీరు ఇద్దరూ డిసెంబర్ 24 భోపాల్ జరగబోయే నేషనల్ కంపిటేషన్ కు ఎంపిక అయినటులు కోచ్ శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు ఇద్దరిని ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బికె.పార్థసారథి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర, శ్రావణి, ఎమ్మెస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, పరిటాల శ్రీరామ్ నాయకులు ఆలం నరసానాయుడు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైఫిల్ షూటర్ ప్రణవ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి వంగలపూడి అనిత

బ్యాక్‌రెస్ట్ పరికరాలను అందజేస్తున్న రమణారెడ్డి

రోగులకు బ్యాక్‌రెస్ట్ పరికరాలు వితరణ

అనంతపురం : పెద్దాసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగం కార్డియాలజీ (గుండెజబ్బు) విభాగంలోని రోగులకు అమ్మ సంస్థ అధ్యక్షులు తరిమెల రమణారెడ్డి బ్యాక్‌రెస్ట్ పరికరాలను అందజేశారు. ఈమేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ కెఎస్ఎస్.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఆర్ఎంఒ హేమలతకు సుమారు రూ.15వేలు విలువజేసే 14 బ్యాక్‌రెస్ట్ పరికరాలను అందజేశారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు : ఎస్‌టియు

అనంతపురం కలెక్టరేట్ : అపార్ ఐడి నమోదు ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఎస్‌టియు సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపార్ కార్డ్ నమోదు గడువు పెంచాలన్నారు. అంతేగాకుండా అపార్ కార్డుల జారీ కోసం ఆధార్ సవరణ కేంద్రాలను జిల్లాలోని ప్రతి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, ఎస్‌టియు సీనియర్ నాయకులు జి.మల్లికార్జునగౌడ్, ఆనందరెడ్డి, జిల్లా కార్యదర్శి జె.రవి, జి.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.